మూడవ భాగం

## మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ

# అసత్యాల పుట్ట

## كذبات مرزا


కూర్పు :

అల్లామా సనావుల్లాహ్ అమృత్‌సరీ (రహ్మాలై)

అనువాదం:

ఆయిషా అహ్మదీయా



ప్రకాశకులు :

మర్కజ్ దారుల్‌బిర్

అహ్మద్ నగర్, పెడన, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 08672 200003, 9912193013

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం

# మిర్జా అసత్యాలు

మిర్జా ప్రస్తావించిన విషయాలన్నీ అసత్యాలని స్పష్ట మయ్యాయి. వాటిలో కొన్నింటిని గమనించండి. చీటికి మాటికి అసత్యాలు పలికేవాడు దజ్జాలు కాగలడుగానీ ప్రవక్త ఎలా అవుతాడు?

## 1. ప్రవక్తలు నా దర్శనానికి ఆశపడ్డారు

"ఓ నా ఆత్మీయులారా ..! మునుపటి ప్రవక్తలకు తెలుపబడిన సువార్తల ఘడియను మీరు పొందారు. ఎవరినైతే అనేక ప్రవక్తలు దర్శించాలని ఆశపడ్డారో ఆ వ్యక్తి (మసీహ్ మౌవూద్)ని కూడా మీరు చూశారు. అందుకే మీరు మీ విశ్వాసాలను పటిష్ఠపరచుకొండి, మీ మార్గాలను సుగమం చేసుకోండి".

*(అర్బయీన్: పేజీ :12,13)*

**గమనిక :** మిర్జాను దర్శించాలనుకున్న ప్రవక్తల పేర్లు వినాలని మేము ఎంతో ఆత్రుతతో ఉన్నాము, ఇంతకీ ఆ ప్రవక్తలు ఎవరో తెల్పండి?

## 2. ప్రళయానికి వంద సంవత్సరాలే

పై మాటకు సాక్ష్యంగా ఉండాలని మిర్జా ఖాదియానీ ఇలా అన్నాడు: **"మర్యమ్ కుమారుడగు మసీహ్ మరణాన్ని మరో హదీసు ధృవీకరిస్తుంది. దానిలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను, 'ప్రళయం ఎప్పుడు సంభవిస్తుందని ప్రశ్నించగా ఆయన దానికి ఇలా సమాధానం చెప్పారు: 'నేటి తేది నుండి వంద సంవత్సరాల వరకు సమస్త ఆదం సంతతి పై ప్రళయం విరుచుకుపడుతుంది".**

(ఇజాలయె అవ్హామ్: పేజీ-252)

**గమనిక :** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి

వసల్లం) కాలం తరువాత వంద సంవత్సరాలలో ప్రళయం సంభవించే విషయాన్ని తెలిపే హదీసు ఎక్కడుందో తెలపాలని మిర్జా అనుసరణీయులను మనవి చేసుకుంటున్నాము. దానిని మేము ఒకసారి పరిశీలించాలనుకుంటున్నాము. ప్రవక్త (స) ఇలా సెలవిస్తున్నారు: **"ఎవరైనా కావాలని అసత్య వాక్యాన్ని నాకు ఆపాదిస్తే అలాంటి వ్యక్తి నరకాన్ని తన నివాసంగా చేసుకోవాలి".**

*(సహీహ్ బుఖారి: 107)*

## 3. ఇదిగో ఇతనే అల్లాహ్ వారసుడు

హదీసు బోధనలపై నమ్మకమే గనక వుంటే ప్రామాణికత రీత్యా పై హదీసుకన్నా ఎన్నో రెట్లు ప్రమాణబద్ధమైన- తిరుగులేని - హదీసులను ముందు ఆచరించాలి. ఉదాహరణకు: చివరి కాలంలోని కొంతమంది ప్రతినిధులకు (ఖలీఫాలకు) సంబంధించి తెలుపబడిన సహీహ్ బుఖారీ లోని హదీసులు. అటువంటి ఉద్గ్రంథంలో **"హాజా ఖలీఫతుల్లాహ్ అల్ మెహ్దీ"** (ఇదిగో ఇతనే దేవుని వారసుడు) అంటూ ఆకాశం నుండి పిలుపు వచ్చిందని ఈయనగారంటున్నారంటే, ఆ హదీసు ఏ స్థాయికి చెందినదో ఊహించవచ్చు. దైవగ్రంథం తరువాత, ద్వితీయ స్థానంలో ఉన్న హదీసు గ్రంథం సహీహ్ బుఖారీ.

*(షహాదతుల్ ఖుర్ఆన్ - పేజి : 45)*

**గమనిక :** పైన వివరించబడిన హదీసు బుఖారీలో లేనే లేదు. మిర్జా ఒక కల్పిత హదీసు هذا خليفة الله المهدي ను సృష్టించి దాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఆపాదించాడు. ఆ హదీసు బుఖారీలో ఉందని మరో అబద్ధం చెప్పాడు. మిర్జా అనుయాయులు ఆ హదీసును సహీహ్ బుఖారిలోనే కాదు ఏ హదీసు గ్రంథంలో చూపినా వారికి మేము కృతజ్ఞతలు తెలుపుకుంటాము.

### 4. అబూహురైరా (రజి) గురించి అల్లామా సనా వుల్లాహ్ (రహ్మాలై) పై అపనింద

అల్లామ సనాఉల్లాహ్ అమృత్‌సరీ గారిని మిర్జా తప్పు పడుతూ ఇలా అన్నాడు: "మౌలానా సనాఉల్లాహ్ అమృత్ సరీ తన తఫ్సీర్ 'తఫ్సీరె సనాయి' లో ఇలా ప్రస్తావించారు: 'అబూహురైరా (రజి) ఖుర్ఆన్ అవగాహనలో బలహీనులు."

**గమనిక :** అల్లామా సనాఉల్లాహ్ పై మిర్జా వేసిన అపనింద ఇది. ఎందుకంటే ఆయన తఫ్సీర్ **'తఫ్సీరె సనాయి'** లో అబూ హురైరా (రజి) గురించి ఇలాంటి పదం వాడలేదు. పోనీ మౌలానా సనాఉల్లాహ్ 'పానిపతి' తఫ్సీర్, 'తఫ్సీరె సనాయి'లోనయినా ఇలాంటి పదం ఉందా అంటే అదీలేదు.

### 5. ప్రవక్తలందరూ నా గురించి వాగ్దానం చేసి వున్నారు:

**మిర్జా ఇలా అన్నాడు:**

"ప్రవక్తలందరిచే వాగ్దానం చేయించబడిన వ్యక్తిని నేనే. తరువాత అల్లాహ్ వారి పరిచయం కొరకు ప్రవక్త పై ఏ విధంగా నిదర్శనాలను ప్రభవింపజేశాడంటే లక్షలాది మంది దీని గురించి సాక్ష్మిస్తున్నారు."

*(ఫతావా అహ్మదియ్య :సంపుటి-1, పేజీ-15)*

**గమనిక:** ఆ వాగ్దానాలను మేము చూడాలనుకుంటు న్నాము. అవి ఎక్కడున్నాయి?

### 6. నేను దేవుడులాంటి వాడినే :

**మిర్జా ఇలా అన్నాడు:**

"ఎక్కడైతే దేవుడు నా గురించి ప్రస్తుతించాడో అక్కడ 'నబి' ప్రవక్త అని ఉంది. దేవుని నుంచి ప్రత్యక్షంగా దైవ వాణిని పొందిన వానితో దేవుడు నిశ్చయంగా సంభాషి స్తాడు - ఇతర ప్రవక్తలతో సంభాషించినట్లుగానే.

అందుచేత ఈ సందర్భంగా ప్రవక్త, సందేశహరుడు అనే పదాలను ప్రయోగించటం అప్రస్తుతం ఏమీకాదు. పైగా ఇది ఎంతో సముచితమైనది. ఈ కారణంగానే 'సహీహ్ బుఖారీ', 'సహీహ్ ముస్లిం', ఇంజీలె దానియాల్‌లో నా ప్రస్తావన వస్తే అక్కడ 'నబీ' అని ప్రస్తావించారు. కొందరు ప్రవక్తల గ్రంథాలలో నా ప్రస్తావన దైవ దూతగా చేయబడింది. దానియాల్ ప్రవక్త తన పుస్తకంలో నా పేరు మేకాయిల్ అని పెట్టారు. హెబ్రూ భాషలో మేకా యిల్ అంటే దేవుడు లాంటి వాడు అని అర్థం.

*(అర్బయీన్: పేజి 25(హాషియా)*

**గమనిక :** ఇది పచ్చి అబద్దం. మిర్జా ఎప్పుడూ అల్లాహ్‌తో సంభాషించలేదు. ఏ హదీసు గ్రంథంలో లేదా ఇంజీల్‌లో కూడా అతని గురించిన ప్రస్తావన లేదు. దీంతో స్పష్టమయ్యేదేమిటంటే ప్రజలు తనను ప్రవక్తగా నమ్మాలని తన అలవాటు ప్రకారం చెప్పిన ఒక అసత్యం.

## 7. నేను కలలో దేముణ్ణి అయిపోయాను

'నేను దైవాన్ని' అని కలలో చూసాను. ఆ తరువాత నాకు నేను దైవాన్ని అయిపోయానని నమ్మకం కలిగింది. *(ఆయీనయె- కమాలాత్ : పేజీ-564)*

**గమనిక :** ఒక మానవుడు అల్లాహ్‌ను దర్శించడం, దేవుడిగా మారిపోవడం అసాధ్యం. ఇది ఎక్కడా ఎప్పుడూ జరగని విషయం. దీనికి మించిన అసత్యం వుండదు. మిర్జా చెప్పిన అసత్యాలలో దీనికి ప్రధమ స్థానం ఇవ్వచ్చు. ఇవన్నీ అమాయక ప్రజలను తన వైపు త్రిప్పుకునేందుకు మిర్జా పన్నిన పన్నాగాలే.

## 8. సమస్త ప్రవక్తలు నా రాక గురించి సువార్త ఇచ్చారు:

నా దేవుడు నన్ను శతాబ్ద శిఖరాన నన్ను ప్రవక్తగా నియమించాడు. నేను సత్యవంతుడినని తెలియపరచ

దానికి ఏఏ సాక్ష్యాలైతే అవసరమున్నాయో అవన్ని సిద్ధ పరచబడ్డాయి. సమస్త ప్రవక్తలు నా రాక గురించి సువార్తలు ఇస్తూ వచ్చారు.

**గమనిక:**ఏ ప్రవక్త కూడా మిర్జా గురించి ఏ సువార్తానివ్వ లేదు.

## 9. ప్రభువు స్వయంగా దిగి వస్తాడు :

నా హయాంలోనే దైవ దూతల, షైతాన్‌ల ఆఖరి పోరాటం ఉంది. అల్లాహ్ ఆ సమయంలో ఒక సూచనను చూపిస్తాడు. అది ఇప్పటి వరకు కనీ వినీ ఎరుగనిది. అల్లాహ్ స్వయంగా దిగి వస్తాడు. " ఆ రోజు నా దైవం మబ్బుల్లో దిగి వస్తాడు. మానవ ప్రదర్శకుడి ఆశ్రయంలో తన మహత్యమును బహిరంగ పరుస్తూ తన రూపాన్ని చూపుతాడు". (హఖీఖతుల్ వహీ:పేజీ-154)

**గమనిక :** ఇది పచ్చి అబద్ధం. వాస్తవం ఏమిటంటే అల్లాహ్ దిగివచ్చేది ప్రళయదినమే.

ప్రియ సోదరులారా..!

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇవి కాకుండా మిర్జా అసత్యాలు లెక్క లేనివి ఉన్నాయి. ఈ తప్పుడు మాటల్లో ఎవరూ పడవద్దని మేము మనవి చేసుకుంటున్నాము. విశ్వాసులందరినీ అల్లాహ్ మార్గభ్రష్టత నుండి కాపాడి సత్యమార్గాన్ని అవలంబించే అనుగ్రహాన్ని ప్రసాదించు గాక! ఆమీన్!


మరిన్ని వివరాలకు సంప్రదించండి

**MARKAZ DARULBIR**

**Ahmed Nagar, PEDANA - 521366**

**Krishna Dist. A.P. Ph : 08672 200003, 9912193013**